క్లుప్తంగా

అయ్యప్ప భక్తులకు అన్నదానం



అయ్యప్పస్వాములకు అన్నదానం చేస్తున్న సత్యనారాయణ, చిన్న కుటుంబీకులు

రామచంద్రపురం: పట్టణంలోని అయ్యప్ప స్వామి అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ నందు అయ్యప్ప స్వాములకు గురువారం కాకులపు సత్యనారాయణ, కాకులపు చిన్ని స్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ముందుగా స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అయ్యప్ప శరణు ఘోషతో పరిసర గ్రామాలు మార్మోగాయి. అనంతరం చిన్ని స్వామి, సత్తిబాబు స్వామి కుటుంబ సభ్యులు అయ్యప్పలకు అన్నదానం నిర్వహించారు.

ఆర్‌టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలి

కాజులూరు: మండలంలోని దుగ్గుదుర్రుకు ఆర్‌టీసీ బస్సును పునరుద్ధరించాలని స్థానిక మాజీ ఎంపీటీసీ సభ్యుడు మాత నూకారావు డిమాండ్ చేశారు. గతంలో గ్రామానికి కాకినాడ డిపో నుంచి ఆర్టీసీ బస్సు రోజుకు నాలుగు ట్రిప్పులు వచ్చి వెళ్లేదన్నారు. ఇటీవల నష్టాల పేరుతో ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసును రద్దు చేశారన్నారు. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఈ బస్సు సర్వీసును వెంటనే పునరుద్ధరించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మండపేట: మండపేట పట్టణంలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ ఈఈ కే రత్నాలరావు తెలిపారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో మరమ్మతు పనులు, చెట్ల కొమ్మలు నరికే పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా బంద్ చేస్తున్నట్టు తెలిపారు. మారేడు రోడ్డులో పరిసర ప్రాంతాలు, మారేడుబాక, కేపీరోడ్డు, రావిచెట్టు లోపల వీధులు, న్యూ కాలనీ నుంచి బురుగుంట చెరువు, రాజారత్న రోడ్డు, బ్యాంకు కాలనీ వీధులు, సైధిల్‌పేట, గాంధీనగర్ ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు. అక్కలవారి వీధి నుంచి వల్లూరి వీధి వరకూ సరఫరా ఉండదన్నారు.

9న విశ్రాంత ఉద్యోగుల సమావేశం

మండపేట: విశ్రాంత ఉద్యోగుల సమావేశాన్ని ఈ నెల 9న శ్రీ రామహిందు అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి పెంకే గోవిందరావు తెలిపారు. ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు చెప్పారు. విశ్రాంత ఉద్యోగులంతా హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

దురలవాట్లకు దూరంగా ఉంటే క్యాన్సర్ నివారణ

రామచంద్రపురం రూరల్: ప్రపంచ క్యాన్సర్ అవగాహనా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ద్రాక్షారామంలోని భీమేశ్వర దంత వైద్యశాల ప్రాంగణంలో డాక్టర్ బచ్చు క్రాంతి కుమార్ గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. క్యాన్సర్‌లలో ముఖ్యమైన నోటి క్యాన్సర్ రావడానికి గల కారణాలు, రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సా పద్ధతులపై అవగాహన కల్పించారు. పొగాకు ఉత్పత్తులు, గుట్కా, పాన్ వంటి దురలవాట్లు నోటి క్యాన్సర్‌కు దారి తీస్తాయని వివరించారు.

శివ పంచాక్షరీ గ్రంథ ప్రతిష్ఠ

కపిలేశ్వరపురం: అంగరలోని శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 14న 'శివ పంచాక్షరీ గ్రంథ ప్రతిష్ఠ' కార్యక్రమం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఉదయం మంగళ వాయిద్యాలు, వేద మంత్రాలతో పంచకోటి అక్షర గ్రంథాలతో ఆలయ ప్రవేశ కార్యక్రమం చేపడతామన్నారు. ఏకాదశి రుద్రాభిషేకం పూజలు చేపట్టనున్నారు. 16న ఆలయ ప్రాంగణంలో కార్తిక వన సమారాధన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

మున్సిపల్ అధికారులు

కమిషనర్	9849905809
మేనేజర్	9849908186
డీఈ	9849769340
ఏఈ	9849906527
ఆర్వో	9849743832
ఆర్ఐ	7702155588
టీపీవో	9849986208
ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్	9849986209
ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్	9849639629
జేడీ పశు సంవర్ధక శాఖ	8985488562
హౌసింగ్ డీఈ	7093930423
హౌసింగ్ ఏఈ టౌన్	7093930491
రూరల్ సీఐ, టౌన్ ఇన్‌చార్జ్	9440796537
టౌన్ ఎస్సై	8332957926
లేబర్ ఆఫీసర్	9492555059
ఫైర్ ఆఫీసర్	9963727741
ఇన్‌చార్జ్ ఆర్టీవో	9154294653
పోస్టుమాస్టర్	08855231890
ఎక్సైజ్ సీఐ	9440902412
సబ్ రిజిస్ట్రారు	7093921407

పుష్కర తీరాలు.. నిర్లక్ష్యానికి ఆనవాళ్లు

- మందుబాబులకు అడ్డాగా మారిన వైనం
- దర్శనమిస్తున్న మద్యం సీసాలు, మాంసపు వ్యర్థాలు
- పర్యవేక్షణ కరవు
- ఇబ్బందులు పడుతున్న భక్తజనం



మసకపల్లి ఘాట్ మెట్లపై పడేసిన మద్యం సీసాలు, వ్యర్థాలు

కె.గంగవరం: పవిత్ర కార్తిక మాసం కావడంతో గోదావరి స్నానం చేద్దామని ప్రాతఃకాలంలో లేచి పుష్కర ఘాట్‌లకు వచ్చే భక్తులకు మద్యం సీసాలు, మాంసాహార వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. మందు బాబులు పుష్కర ఘాట్‌లను సైతం వదలకుండా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తూ వీరంగం సృష్టిస్తున్నారు. వీరి ఆగడాల కారణంగా గోదావరి అపవిత్రమవుతోంది. పగిలిన సీసా ముక్కలు కాలికి తగిలి గాయాల పాలవుతున్నామని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా పాలకులు మాత్రం తమకేమీ సంబంధం లేనట్లు మిన్నకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రైవేట్ మద్యాన్ని ప్రోత్సహించడంతో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలశాయి. దీంతో రాత్రి సమయంలోనూ ఎక్కడబడితే అక్కడ మందు అందుబాటులో ఉండడంతో పుష్కర ఘాట్లు మందు బాబులకు అడ్డాగా మారాయి.

మినీ బార్లుగా మారిన ఘాట్‌లు..

అయ్యప్ప మాలధారులు, కార్తిక మాసం కావడంతో సామాన్య భక్తులు సూర్యోదయానికి ముందే ఘాట్‌లకు వచ్చి స్నానమాచరిస్తున్నారు. సుమారుగా 4 వేల మంది వరకు నిత్యం స్నానాలు చేస్తుంటారు. ఇంతటి పవిత్ర పుణ్య స్థలాలు రాత్రి కాగానే మినీ బార్లుగా మారిపోతున్నాయి. మండలంలోని కోటిపల్లి, మసకపల్లి, కూళ్ల, సుందరపల్లి, బ్రహ్మపురి ఘాట్‌ల వద్ద రాత్రి సమయంలో మందుబాబులు మద్యం సేవిస్తూ మాంసాహారం తిని వ్యర్థాలు అక్కడే పడేసి వెళుతున్నారు. దీంతో పాటు పలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా ఘాట్‌లను వినియోగిస్తున్నారు. దీనిపై అటు పంచాయతీ అధికారులు గానీ, ఇటు పోలీసులు గానీ తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరించటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

కోటిపల్లి ఘాట్‌లోనూ ఇదే తీరు

కోటిపల్లిలో మూడు చోట్ల ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా భారీ పుష్కర ఘాట్‌లను నిర్మించారు. వీటి పర్యవేక్షణ అంతంత మాత్రంగా ఉండడంతో ఘాట్‌లు అపరిశుభ్రంగా మారుతున్నాయి. ఉదయం చూసేసరికి ఘాట్‌ల వద్ద మద్యం సీసాలు, మాంసాహార వ్యర్థాలు దర్శనమివ్వడంతో భక్తులు పడరాని పాట్లు పడుతున్నారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు గ్రామంలో కొలువైన ఛాయా సోమేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు ఇక్కడికి వస్తుంటారు. దీనిలో భాగంగా పుణ్యస్నానాలు ఆచరిస్తుంటారు.

అధికార యంత్రాంగం స్పందించాలి

పుష్కర ఘాట్‌లు అపవిత్రం కాకుండా అధికారులు చొరవ తీసుకోవాలి. ఎప్పటికప్పుడు ఘాట్‌లను పరిశుభ్ర పరచాలి. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి. ఘాట్‌ల వద్ద రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసు యంత్రాంగం గట్టి నిఘా ఏర్పాటు చేయాలి.

ఎం.శ్రీనివాస్, భక్తుడు, కె.గంగవరం.

ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తాం

కోటిపల్లి పుష్కర ఘాట్ వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తాం. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తాం. ఘాట్‌ల పరిసరాలు అపరిశుభ్రం కాకుండా చర్యలు చేపడతాం.

జానీ భాషా, ఎస్సై, కె.గంగవరం.

పోస్ట్ పేమెంట్ బ్యాంకింగ్‌తో లబ్ధి

రామచంద్రపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సామాజిక ప్రయోజనాలను పొందడానికి తపాలా శాఖలోని పోస్ట్ పేమెంట్ బ్యాంక్ అకౌంట్లకు ఎన్‌పీసీఐ లింక్‌ను యాక్టివ్ చేయించుకోవాలని రాజమండ్రి పోస్టల్ సూపరింటెండెంట్ కె శేషారావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డైరెక్టర్ బెనిఫీషియర్ ట్రాన్స్‌ఫర్ విధానాన్ని అమలు చేసేందుకు కొత్త ఖాతాలను తెరవడంతో పాటు ఎన్‌పీసీఐ మ్యాపింగ్ కోసం ఆధార్ లింక్ చేయడానికి ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించినట్లు తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఇప్పటి వరకు ప్రారంభించిన పోస్ట్ బ్యాంకింగ్ ఖాతాలలో 8,35,467 మంది ఖాతాదారుల ఎన్‌పీసీఐ లింక్(ఇన్‌యాక్టివ్) కాలేదని గుర్తించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల నగదు పొందేందుకు పోస్ట్‌బ్యాంక్ ఖాతాలను తెరచుకొని ఎన్‌పీసీఐ సీడింగ్ తప్పని సరిగా చేయించుకోవాలని కోరారు. ఎన్‌పీసీఐ యాక్టివేషన్ అన్ని పోస్టాఫీసుల ద్వారా చేయటం జరుగుతుందని, అకౌంట్ ఉన్న వారు వెంటనే సమీప పోస్టాఫీసును సంప్రదించి లింక్ చేయించుకోవాలని కోరారు. అకౌంట్ లేనివారు ఆధార్ నెంబర్‌తో దగ్గరల్లోని పోస్టాఫీసును సంప్రదించి ఖాతాను తెరచుకోవచ్చునని తెలిపారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇంటి పన్ను వసూళ్లపై దృష్టి పెట్టండి



సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్లను పరిశీలిస్తున్న డీపీవో

మండపేట: గ్రామాల్లో ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి జనవరి నాటికి నూరు శాతం పన్నుల వసూలు పూర్తి చేయాలని డీపీవో డి శాంతలక్ష్మి ఆదేశించారు. మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆమె పర్యటించారు. ఎంపీడీవో దాసరి శ్రీను, కార్యదర్శులను వెంట బెట్టుకొని అర్తమూరు, ఇప్పనపాడు గ్రామాలను సందర్శించి పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్ల పని విధానాన్ని సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పన్నుల వసూళ్ల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎప్పటికప్పుడు మంచినీటి పథకాలను పరిశీలించి క్లోరినేషన్ చేయించాలన్నారు. పారిశుధ్య నిర్వహణలోను మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు ఎస్ సుబ్బారావు, ఎస్ అనిల్‌కుమార్, ఆయా పంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి ఇలా..రాకపోకలు ఎలా?



గోతులతో అధ్వానంగా మారిన మొగలిపాలెం-శీల లింక్ రోడ్డు

కాజులూరు: మండలంలోని మొగలిపాలెం, శీల గ్రామాల మధ్య లింక్ రోడ్డు శిథిలావస్థకు చేరి అధ్వానంగా మారింది. కోరంగి కెనాల్ నుంచి శలపాక చానల్ కాలువ గట్టును ఆనుకొని ఉన్న ఈ రోడ్డును ఎనిమిదేళ్ల క్రితం ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో గ్రావెల్ మట్టి వేసి అభివృద్ధి చేశారు. నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాల లోపంతో నిర్మించిన ఏడాదికే రోడ్డు శిథిలావస్థకు చేరుకుంది. రహదారి మధ్యలో పలు చోట్ల పెద్దపెద్ద గోతులు ఏర్పడడంతో వాహనాలు ప్రయాణించేందుకు వీలు లేకుండా పోయింది. మండలంలోని శీల లంక, ఒంటితాడి, శీల, మంజేరు గ్రామాల ప్రజలు మొగలిపాలెం మీదుగా గొల్లపాలెం, కాకినాడ చేరుకొనేందుకు ఈ లింక్ రోడ్డు దగ్గర మార్గంగా ఉంటుంది. రోడ్డు పొడవునా గోతులు ఏర్పడి ప్రమాదకరంగా మారటంతో వాహనాల రాకపోకలకు అవకాశం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డు అభివద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి



తహసీల్దార్ మాధురికి వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌ఓలు, సంఘ నాయకులు

రామచంద్రపురం రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నియోజకవర్గంలోని రామచంద్రపురం, కె.గంగవరం, కాజులూరు మండలాల వీఆర్‌ఓలు నియోజకవర్గ కేంద్రం తహసీల్దార్ వి.మాధురికి వినతి పత్రం అందజేశారు. గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో బీఎల్‌ఓలుగా పని చేసిన తమకు బూత్‌ల నిర్వహణ నిమిత్తం రూ.15 వేలు ఖర్చు కాగా కేవలం రూ.5 వేలు మాత్రమే ఇచ్చారన్నారు. మిగిలిన సొమ్ము ఇప్పించాలని గతంలో ఆర్డీఓ, తహసీల్దార్‌లకు విన్నవించగా బడ్జెట్ వచ్చిన తరువాత ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారులు స్పందించి తమకు రావాల్సిన న్యాయపరమైన నగదును ఇప్పించాలని వినతి పత్రంలో కోరారు.

ఇతర పనుల నుంచి మినహాయింపునివ్వండి

వీఆర్‌ఓలకు ఇప్పటికే తలకు మించిన విధులు ఉండగా రెవెన్యూయేతర విధులకు సైతం బాధ్యులను చేయడం సరికాదని, రెవెన్యూయేతర విధుల నుంచి వీఆర్‌ఓలకు మినహాయింపు ఇవ్వాలని వీఆర్‌ఓలు తహసీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో వీఆర్‌ఓల సంఘం రామచంద్రపురం మండల అధ్యక్షుడు పంపన విష్ణుమూర్తి, కె.గంగవరం మండల అధ్యక్షుడు కొమ్ము వెంకటేశ్వరరావు, కాజులూరు మండల అధ్యక్షుడు ఎం. ఈశ్వరరావు, మూడు మండలాల వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పంచలోహ విగ్రహాలు

- అయోధ్య రామయ్య సన్నిధికి తరలింపు
- మండపేట కళాకారుడి బహూకరణ



అందంగా రూపు దిద్దుకున్న పంచలోహ విగ్రహాలు



ట్రస్టు సభ్యులకు విగ్రహాలను అందిస్తున్న శిల్పి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు

మండపేట: మండలంలోని మారేడుబాక మహిళా నగర్ కాలనీకి చెందిన బ్రాస్‌వర్క్ కళాకారుడు దేవతా మూర్తుల విగ్రహాల తయారీలో తన ప్రతిభను చూపరులను ఔరా అనిపించాడు. శ్రీ సీతారామ, లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి విగ్రహాలతో పాటు బాల రాముడి విగ్రహాలను అద్భుతంగా తీర్చిదిద్దాడు. చిన్నతనం నుంచి విగ్రహాల తయారీలో పేరు గాంచిన కళాకారుడు వాసా శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో దేవతా మూర్తులను పంచ లోహాలతో తయారు చేసి అయోధ్య రామాలయానికి కానుకగా సమర్పించాడు. తన రామ భక్తిని చాటి చెప్పారు. గురువారం మారేడుబాకలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పలువురు ప్రముఖులు దర్శించి విగ్రహాలను తిలకించారు. కళాకారుడు శ్రీనివాస్ దంపతులను ప్రశంసించారు. అనంతరం అయోధ్య రామాలయ ట్రస్ట్ సభ్యుడు చల్లా శ్రీనివాస శర్మకు విగ్రహాలను అందించారు. ప్రత్యేక వాహనంలో వాటిని అయోధ్య రామయ్య సన్నిధికి చేర్చుతామని శర్మ తెలిపారు. పలు పార్టీల నాయకులు కళాకారుడిని అభినందించారు.

వాకతిప్ప పీహెచ్‌సీ సందర్శన



వాకతిప్ప పీహెచ్‌సీలో సేవలపై ఆరా తీస్తున్న కమిటీ సభ్యులు

కపిలేశ్వరపురం: వాకతిప్ప పీహెచ్‌సీని గురువారం నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్స్ కమిటీ సందర్శించింది. తమిళనాడుకు చెందిన డాక్టర్ ఎంపీ అనూప్, కేరళకు చెందిన డాక్టర్ శ్రీహరి మాధవన్ కుట్టినైర్ ఆధ్వర్యంలోని కమిటీ ఆసుపత్రిలోని పలు అంశాలను పరిశీలించింది. పీహెచ్‌సీ వైద్యాధికారులు డా.పి చంద్రమౌళి, డా.సీహెచ్ రాకేష్ కృష్ణ చౌదరి ఆసుపత్రి నిర్వహణ తీరును వివరించారు. ఫార్మసీ, లేబొరేటరీ, అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ విభాగాల నిర్వహణ, లేబర్ రూమ్, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తదితర కార్యక్రమాల నిర్వహణను కమిటీ సభ్యులకు తెలియజేశారు. లేబొరేటరీలో పరీక్షలు చేస్తున్న తీరును పరిశీలించిన కమిటీ సభ్యులు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాల్సిన అవసరాలను వివరిస్తూ అందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై పీహెచ్‌సీ సిబ్బందికి సూచనలు చేశారు. బృందం వెంట జిల్లా క్వాలిటీ కన్సల్టెంట్ సునీత, రామచంద్రపురం డివిజనల్ సూపర్‌వైజర్ జి.కమల్ శేషు, ఎంపీహెచ్‌ఈఓ పీడీడీ బిషప్, సూపర్‌వైజర్ వీఎస్ కామేశ్వరరావు ఉన్నారు.

చురుగ్గా జల్‌జీవన్ పనులు



వాటర్ పైపు లైన్ల నిర్మాణాలను ప్రారంభిస్తున్న సతీష్‌రావు

రామచంద్రపురం రూరల్: మండలంలోని హసన్ బాదలో జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా తాగునీటి పైప్‌లైన్ పనులను గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో సుమారు 60 వేల లీటర్ల తాగునీటి ట్యాంకు నిర్మాణంతో పాటు 4 కిలో మీటర్ల పొడవున వాటర్ పైప్‌లైన్ పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం మండల కార్యదర్శులు

కపిలేశ్వరపురం-1	కె.శివచక్రవర్తి	9948970046
కపిలేశ్వరపురం-2	కె.పండు	9441818405
తాతపూడి	బ్రహ్మాజీరావు	9381725156
అంగర-1	ఆర్ఎంవీవీఎస్ ఈశ్వరరావు	9618861999
అంగర-2	మహమ్మద్ అలీ షేక్	9652244131
పడమర ఖండ్రిక	పి.సత్తిబాబు	9676273393
వెదురుమూడి	వై. శారద	8790515028
వల్లూరు	కె.సత్తిబాబు	9959545391
నేలటూరు	పి.మోహన్	8008707882
నిడసనమెట్ట	జి.విజయ్‌కుమార్	9550096513
వడ్లమూరు	పి.వెంకటేశులు	8919435971
నల్లూరు	పి.రమేష్	9618988149
కాలేరు	యు.సుప్రియ	7981281398
అచ్యుతాపురం	జి.దేవీప్రసన్న	550124927
టేకి	కె.రామకృష్ణ	9951480999
టేకి	ఎస్.శ్రీనివాసు	8978306474
కేదారిలంక	కె.యశ్వంత్‌కుమార్	7780276777
మాచర	జి.చినబాబు	99853 84544
కోరుమిల్లి-1	ఆర్ఎస్‌వీ కామేశ్వరరావు	908852108
కోరుమిల్లి-2	కె.శంకరమూర్తి	9502121667

సోలార్ సిస్టంతో నాణ్యమైన విద్యుత్

ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ రాజబాబు



వానపల్లి సదస్సులో మాట్లాడుతున్న ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ రాజబాబు

కొత్తపేట: సోలార్ సిస్టం ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ పొందవచ్చని ఏపీఈపీడీసీఎల్ జిల్లా ఎస్ఈ ఎస్.రాజబాబు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధి వానపల్లి గ్రామంలో నూరు శాతం సోలరైజేషన్ లక్ష్యంగా గురువారం ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పల్లి భీమారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ రాజబాబు, ఈఈ ఎం.రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ భవిష్యత్‌లో అన్ని విద్యుత్ సర్వీసులను సోలరైజేషన్ సిస్టంలోకి తీసుకురావాలనే లక్ష్యంలో భాగంగా తొలుత వానపల్లిని మోడల్ విలేజ్‌గా, స్వర్ణ గ్రామంగా ఎంపిక చేసినట్టు తెలిపారు. సోలార్ సిస్టంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఒకేసారి ఖర్చు పెట్టి సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకుంటే భవిష్యత్ అంతా వినియోగించుకున్న విద్యుత్‌కు తక్కువ ఖర్చుతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసుకోవచ్చన్నారు. మొదట అయ్యే ఖర్చుకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. మిగిలిన మొత్తానికి బ్యాంకు రుణ సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఉదాహరణకు 300 యూనిట్లు విద్యుత్ వినియోగించుకునే ఇంటికి రూ.2 లక్షల ఖర్చు కాగా రూ.75 వేలు రాయితీ, మిగిలిన మొత్తానికి బ్యాంకు రుణం తీసుకుని, వాయిదాల్లో ఈఎంఐ కట్టుకోవచ్చన్నారు. ఈ స్కీమ్‌ను గ్రామంలో ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. సమావేశంలో ఏడీఈ డి.చిట్టిబాబు, ఏఈ వి.శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి సీహెచ్ నరసింహారావు, పలువురు పంచాయతీ సభ్యులు, నాయకులు, వీఓఏలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం



బిడ్డకు వైద్య సేవలు అందిస్తున్న 108 సిబ్బంది

అంబాజీపేట: పురుటి నొప్పులతో బాధ పడుతున్న ఒక గర్భిణికి అంబులెన్స్‌లో ప్రసవం జరిగింది. ఇసుకపూడికి చెందిన తెన్నేటి మరియమ్మకు పురుటి నొప్పులు రావటంతో 108కు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది ఆమెను పి.గన్నవరం సీహెచ్‌సీకి తరలిస్తుండగా మార్గ మధ్యంలో పురుటి నొప్పులు ఎక్కువ కావటంతో అంబులెన్స్‌లోనే ప్రసవం జరిగి, పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఈఎంటీ వి.శివప్రసాద్, పైలట్ డీవీ రావులు తల్లీ బిడ్డలను సీహెచ్‌సీకి తరలించారు. తల్లీ బిడ్డ సురక్షితంగా ఉన్నారు.

అధికారుల ఫోన్ నంబర్లు

కపిలేశ్వరపురం మండలం

దొరరాజు	సీఐ,మండపేట రూరల్	9440796537
డి.రవికుమార్	ఎస్సై, అంగర పోలీస్ స్టేషన్	9440900770
సాయి చంద్రిక	ఏఈ డ్రెయిన్స్, రామచంద్రపురం	8886066939
వై.వెంకటేశ్వరరావు	డిప్యూటీ ఈఈ, ఆర్అండ్ బీ, రామచంద్రపురం	9440818285
వి.వెంకటరమణ	ఏఈ, ఆర్అండ్‌బీ, మండపేట సబ్ డివిజన్	9440818537
జి.దుర్గాప్రసాద్	ఏపీఎం, ఐకేపీ	9652304198
డేవిడ్‌రాజు	ఎఫ్‌డీఓ, మత్స్యశాఖ	9948029350
కె.రవికిరణ్	ఏపీఓ, ఎన్ఆర్ఈజీఎస్	7702072981
డీవీ రాఘవులు	మండల ఇంజినీరింగ్ అధికారి	9966526720
కామేశ్వరరావ	ఎండోమెంట్ అధికారి	9908792945
భాస్కరరావు	మేనేజర్, ఆర్టీసీ, ఆర్సీపురం డిపో	7382825536
కేడీఎస్ఎస్‌కుమార్	మేనేజర్, ఆర్టీసీ, రావులపాలెం డిపో	9959225537
వెంకటేశ్వరరావు	ఏఎస్‌డబ్ల్యూఓ, సోషల్ వెల్ఫేర్	9492168780
కె.శివనాగమల్లేశ్వరరావు	కార్మికశాఖ అధికారి	9492555059
డీఎస్ఎన్ మూర్తి	ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్	9849352664
నాగేశ్వరరావు	ఎక్సైజ్ సీఐ ఆలమూరు	9701287828
కోటేశ్వరరావు	ఉద్యాన శాఖాధికారి	8712625210